నిశ్చయంగా నీవు ఏమి చెబుతున్నావో అదీ, మరియు దేని వైపునకు ఆహ్వానిస్తున్నావో ఆ విషయమూ ఉత్తమమైనవి. మరి నిశ్చయంగా మేము చేసిన దానికి పరిహారము ఏమైనా ఉన్నదని నీవు మాకు తెలుప గలవా?

అబ్దుల్లాహ్ ఇబ్నె అబ్బాస్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖనం : “ఆనాటి బహుదైవారాధకులలో ఎన్నో హత్యలు, మరెన్నో మానభంగాలకు పాల్బడిన, ఒక సమూహం ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి వద్దకు వచ్చి ఇలా పలికినారు: “నిశ్చయంగా నీవు ఏమి చెబుతున్నావో అదీ, మరియు దేని వైపునకు ఆహ్వానిస్తున్నావో ఆ విషయమూ ఉత్తమమైనవి. మరి నిశ్చయంగా మేము చేసిన దానికి పరిహారము ఏమైనా ఉన్నదని నీవు మాకు తెలుప గలవా?” అపుడు (ఈ ఆయతు) అవతరించినది: “మరియు ఎవరైతే, అల్లాహ్తోపాటు ఇతర దైవాలను ఆరాధించరో, మరియు అల్లాహ్ నిషేధించిన ఏ ప్రాణిని కూడా న్యాయానికి తప్ప చంపరో, మరియు వ్యభిచారానికి పాల్పడరో. మరియు ఈ విధంగా చేసేవాడు దాని ఫలితాన్ని తప్పక పొందుతాడు. (సూరహ్ అల్ ఫుర్ఖాన్ 25:68). మరియు ఈ ఆయతు అవతరించినది: "ఇలా ప్రకటించు: "స్వయంగా మీకు (మీ
ఆత్మలకు) మీరే అన్యాయం చేసుకున్న నా దాసులారా! అల్లాహ్ కారుణ్యం పట్ల నిరాశ
చెందకండి. నిశ్చయంగా, అల్లాహ్ అన్ని పాపాలను క్షమిస్తాడు. నిశ్చయంగా ఆయన, కేవలం
ఆయనే క్షమాశీలుడు, అపార కరుణాప్రధాత." (సూరహ్ అజ్-జుమర్ 39:53)
[ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

కొంతమంది బహుదైవారాధకులు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి వద్దకు వచ్చారు. వారు (అప్పటికే) అనేక హత్యలకు, మరెన్నో మానభంగాలకు పాల్బడి ఉన్నారు. వారు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తో ఇలా అన్నారు: “ఇస్లాంకు సంబంధించి మరియు దాని బోధనలకు సంబంధించి నీవు చెబుతున్నదీ, ఆహ్వానిస్తున్నదీ నిశ్చయంగా మంచి విషయం. అయితే బహుదైవారాధనలో మరియు ఘోరమైన పాపములలో (కబాఇర్ లలో) పడి ఉన్న మా పరిస్థితి ఏమిటి? దానికేమైనా పరిహారం ఉన్నదా?” అపుడు పైరెండు ఆయతులు అవతరించబడినాయి. వాటి ద్వారా అల్లాహ్ ఆ జనుల పశ్చాత్తాపాన్ని స్వీకరించాడు, వారు అత్యంత ఘోరమైన పాపములలో మునిగి ఉన్నప్పటికీ. ఒకవేళ అలా జరిగి ఉండకపోయినట్లయితే (ఆ రెండు ఆయతులు అవరించకపోయి ఉన్నట్లయితే) వారు తమ అవిశ్వాసములో మరియు ధర్మవిరుధ్ధ కార్యములలో, ఘోరమైన పాపములకు పాల్బడుటలో ఇంకా ముందుకు సాగిపోయేవారు.

http://sunnah.global/hadeeth/te/show/65071